@netifocusnews @focustv
www.netifocusnews.com
http://epaper.netifocusnews.com
TS-18-0006625

FOCUS TELUGU TV


# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ || తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక || హైదరాబాద్ || బుధవారం 17, జూలై 2024 || పేజీలు: 04





# రేపే రూ.లక్ష మాఫీ!



## పాస్‌బుక్ ఉన్న ప్రతి రైతు ఖాతాలో లక్ష జమ

- రేషన్‌కార్డు కేవలం కుటుంబాన్ని గుర్తించడానికే
- రేషన్ కార్డుల్లేని 6.36లక్షల మందికీ మాఫీ
- అర్హులకు 'ఆరోగ్యశ్రీ'.. ప్రతి ఒక్కరికీ హెల్త్ ప్రొఫైల్
- ప్రభుత్వానికి కళ్లు చెవులు కలెక్టర్లే
- కలెక్టర్లు, పోలీసు కమిషనర్లు, ఎస్పీలతో సీఎం రేవంత్‌రెడ్డి

2

# మర్యాదతో మన్నన పొందండి



## ఆకస్మిక తనిఖీలు చేపట్టండి..

త్వరలో నేనూ జిల్లాల్లో పర్యటిస్తా..

పోలీసు ఉన్నతాధికారుల సమావేశంలో డీజీపీ జితేందర్..

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్), జూలై 16:

పోలీస్‌స్టేషన్లలో ప్రజలు ఇచ్చే ఫిర్యాదుల ఆధారంగా వెంటనే కేసులు నమోదు చేయాలని, ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని డీజీపీ జితేందర్ పోలీస్ ఉన్నతాధికారులకు సూచించారు. పోలీసు కమిషనర్లు, ఎస్పీలు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్లలో ఆకస్మిక తని ఖీల చేయాలని, తాను సైతం త్వరలోనే జిల్లాల వారీగా తనిఖీలు చేపడతానని వెల్ల డించారు. మిగతా 2లో..

## రేషన్‌కార్డు లేకపోయినా రుణమాఫీ

- వ్యవసాయ మంత్రి తుమ్మల స్పష్టీకరణ
- కుటుంబాల గుర్తింపునకు రేషన్‌కార్డు ప్రాతిపదిక

2



## రేషన్ కార్డు లేకున్న ఆరోగ్యశ్రీ


- అందరికీ వర్తించేలా సవరణలు
- డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేయండి..
- అధికారులకు సిఎం రేవంత్ ఆదేశాలు

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్), జూలై 16:

తెలంగాణలో అవసరం ఉన్న అందరికీ ఆరోగ్య శ్రీసేవలందేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేవలం రేషన్ కార్డు ఉన్న వాళ్లకే ఆరోగ్యశ్రీ సేవలు మిగతా 2లో..

## విద్యుత్ కమిషన్ విచారణ జడ్జిని మార్చండి

- రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీం సూచన
- కెసిఆర్ పిటిషన్‌పై విచారణ



వివరాలు 02లో..



## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటేయండి

- సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పాటించండి
- స్పీకర్‌ను కలిసిన బిఆర్ఎస్ బృందం

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్), జూలై 16:

పార్టీ ఫిరాయింపుదారులపై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, పార్టీలో ఎమ్మెల్యేల బృందం స్పీకర్‌ను కలిశారు. ఈ మేరకు స్పీకర్ కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ..తమ పార్టీకి చెందిన 10 మంది ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు పార్టీ మారారని తెలిపారు. స్పీకర్ ఆరు మాసాల్లోపు పార్టీ ఫిరాయింపుల ఫిర్యాదుపై చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. మణిపూర్‌లో మిగతా 2లో..

## జైలులో కవితకు అస్వస్థత

- హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు

2



## అంగన్‌వాడీలకు గుడ్‌న్యూస్

- టీచర్‌కు రూ.2లక్షలు, సహాయకులకు రూ.లక్ష చొప్పున రిటైర్మెంట్ బెనిఫిట్స్
- మంత్రి సీతక్క ప్రకటన

2




## గుంపుగా వచ్చి.. బాలుడిని ఈడ్చుకెళ్లి..

- వీధికుక్కల దాడిలో బాలుడికి తీవ్రగాయాలు
- ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి

మల్కాజిగిరి, (నేటి ఫోకస్ న్యూస్), జూలై 16:

మంగళవారం రాత్రి ఏడు గంటల సమయంలో ఏడాదిన్నర వయసున్న బాలుడు ఆరు బయట ఆడుకుంటున్నాడు. అదే సమయంలో వీధి కుక్కలు గుంపుగా అక్కడకు వచ్చాయి. మిగతా 2లో..





## ఉగ్రదాడి

- నలుగురు సైనికుల వీరమరణం

- ఉగ్రవాదుల ఏరివేతకు ఆర్మీకి పూర్తి స్వేచ్ఛ: రాజ్‌నాథ్

శ్రీనగర్, (నేటి ఫోకస్ న్యూస్), జూలై 16:

జమ్మూ-కాశ్మీర్‌లోని దోడాలో ఉగ్రవాదులతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు భారత ఆర్మీ సైనికులు వీరమరణం పొందిన నేపథ్యంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ రంగంలోకి దిగారు. మిగతా 3లో..

నేటి ఫోకస్ న్యూస్



# రేపే లక్ష మాఫీ!

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్), జూలై 16:
పంట రుణాల మాఫీపై రైతులకు సీఎం రేవంత్‌రెడ్డి మరో శుభవార్త చెప్పారు. ఊహించిన దానికన్నా ముందే ఈ నెల 18 నుంచే అమలు చేస్తామని ప్రకటించారు. రూ.లక్ష లోపు ఉన్న రుణాల సొమ్మును ఆ రోజు సాయంత్రం కల్లా రైతుల ఖాతాల్లో వేస్తామన్నారు. భూమి పట్టాదారు పాస్‌పుస్తకంపై రుణం ఉన్న ప్రతి రైతు కుటుంబానికీ రూ.2 లక్షల మాఫీ వర్తిస్తుందని చెప్పారు. కుటుంబాన్ని నిర్ధారించేందుకు మాత్రమే రేషన్ కార్డును పరిగణనలోకి తీసుకుంటామన్నారు.

రాష్ట్రంలో 90 లక్షల కార్డులుండగా..
రుణాలు ఉన్న రైతు ఖాతాల సంఖ్య 70 లక్షలు మాత్రమేనని పేర్కొన్నారు. రేషన్ కార్డులు లేని 6.36 లక్షల మందికీ రుణాలు ఉన్నాయని, వారికి కూడా రుణమాఫీ వర్తిస్తుందని తెలిపారు. రేషన్ కార్డులు లేనంత మాత్రాన ఆ రైతులకు అన్యాయం జరగనివ్వబోమని స్పష్టం చేశారు. గురువారం ఉదయం 11 గంటలకు కలెక్టర్లు జిల్లా బ్యాంకర్లతో సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. రుణమాఫీ కోసం ప్రభుత్వం విడుదల చేసే నిధులను రైతు రుణమాఫీకే వాడాలని, వ్యక్తిగత, ఇతర రుణాల మాఫీకి వినియోగించవద్దని బ్యాంకర్లకు సూచించాలన్నారు. గతంలో కొందరు బ్యాంకర్లు అలా చేసినందునే కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ఇప్పుడూ అలాంటి చర్యలే తీసుకుంటామని హెచ్చరించారు. ఆ రోజు సాయంత్రం 4 గంటలకు రూ.లక్ష వరకు రుణమాఫీ నిధులు రైతుల ఖాతాల్లో జమ అవుతాయని వెల్లడించారు. రుణమాఫీ జరిగే రైతులను రైతు వేదికల వద్దకు తీసుకురావాలని, అక్కడ ఆయా జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు రైతులతో సంబరాలను నిర్వహించి, సంతోషాన్ని పంచుకోవాలని సూచించారు. రైతు రుణ మాఫీకి సంబంధించి సచివాలయంలో రెండు జిల్లాల (ఉమ్మడి జిల్లాల చొప్పున)కు ఒక ఉన్నతాధికారిని అందుబాటులో ఉంచుతామని, కలెక్టర్లకు ఏవైనా సందేహాలు వస్తే వారితో సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు.

అర్హులందరికీ ఆరోగ్యశ్రీ కార్డులు..
అర్హులందరికీ ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులు అందేలా చూడాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రేషన్ కార్డుకు, ఆరోగ్యశ్రీ కార్డుకు లింక్ పెట్టొద్దన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ డిజిటల్ హెల్త్ ప్రొఫైల్‌ను రూపొందించాలని నిర్దేశించారు. మంగళవారం జిల్లాల కలెక్టర్లు, పోలీసు కమిషనర్లు, పోలీసు సూపరింటెండెంట్లతో సచివాలయంలో ముఖ్యమంత్రి సమావేశాన్ని నిర్వహించారు.

ఉదయం 9.30 గంటలకు ప్రారంభమైన ఈ సమావేశం.. రెండు సెషన్లుగా రాత్రి 7.20 గంటల వరకు దాదాపు 10 గంటలపాటు సుదీర్ఘంగా సాగింది. ఉదయం పూట సమావేశంలో మొత్తం కలెక్టర్ల పనితీరు, వారికి దిశా నిర్దేశం చేయడంపైనే సీఎం దృష్టి పెట్టారు. సాయంత్రపు సమావేశంలో కూడా పలు పథకాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ప్రధానంగా ప్రజా పాలన, ధరణి సమస్యలు, ఖరీఫ్ సీజన్ వ్యవసాయం, ప్రజారోగ్యం-సీజనల్ వ్యాధులు, వన మహోత్సవం, మహిళా శక్తి, విద్య, శాంతిభద్రతలు, డ్రగ్స్ నియంత్రణపై చర్చ జరిగింది. తొలుత మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలెక్టర్ల సదస్సును ప్రారంభించగా, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రారంభోపన్యాసం చేశారు. అనంతరం కలెక్టర్లను ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. "ప్రభుత్వానికి కళ్లు, చెవులు మీరే. మీలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చినవారున్నారు. తెలంగాణ సంస్కృతిలో భాగస్వాములైతేనే మీరు ప్రజలకు సరైన సేవలు అందించగలుగుతారు. తెలంగాణను మీ సొంత రాష్ట్రంగా భావించి పని చేయాలి. మాజీ ఐఏఎస్‌లు ఒక శంకరన్, ఒక శ్రీధరన్‌లా సామాన్యులు గుర్తు పెట్టుకునేలా పని చేయాలి. ఏసీ గదులకు పరిమితమైతే మీకు కూడా ఎలాంటి సంతృప్తి ఉండదు. క్షేత్ర స్థాయికి వెళ్లి, ప్రజల ఆలోచనలు ఏమిటో తెలుసుకోండి. ప్రజలకు ప్రయోజనం చేకూరేలా మానవీయ కోణంలో మీ నిర్ణయాలు ఉండాలి. మీ ప్రతి చర్యా... ఇది ప్రజా ప్రభుత్వమని ప్రజలకు తెలిసేలా ఉండాలి. పారదర్శక, ప్రజాహిత పాలనను అందించాలి. సంక్షేమం, అభివృద్ధిని బ్యాలెన్స్ చేస్తూ ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మీపైనే ఉంది" అని కలెక్టర్లకు సీఎం దిశా నిర్దేశం చేశారు.

ఆరు గ్యారెంటీల అమలు బాధ్యత కలెక్టర్లదే..
ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పథకాలైన ఆరు గ్యారెంటీలను అమలు చేసే బాధ్యత కలెక్టర్లదేనని సీఎం రేవంత్ అన్నారు. "ప్రతి పేద విద్యార్థి కోసం ప్రభుత్వం ప్రతి నెలా రూ.85 వేలు ఖర్చు పెడుతోంది. తెలంగాణ పునర్నిర్మాణంలో అత్యంత కీలకమైన విద్యా వ్యవస్థ దెబ్బతినకుండా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ స్కూళ్లు, ప్రభుత్వ ఆస్పత్రులను పర్యవేక్షించాల్సిన బాధ్యత కలెక్టర్లు తీసుకోవాలి. కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్లు బదిలీ అయితే... విద్యార్థులు ఆ టీచర్ల పట్ల సొంత కుటుంబ సభ్యుడిలా స్పందించారు.. కలెక్టర్లు బదిలీ అయినా ప్రజల నుంచి అలాంటి స్పందన వచ్చేలా పనితనం ఉండాలి" అని సీఎం అన్నారు. పారదర్శకంగా ప్రజాహిత పాలనను అందించటమే తమ ప్రభుత్వం ఎంచుకున్న మొదటి ప్రాధాన్యమని తెలిపారు. ఇటీవలే రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు సమర్థులైన యువ కలెక్టర్లను నియమించామని, రాజకీయ ఒత్తిళ్లు, రాగద్వేషాలు లేకుండా కలెక్టర్ల బదిలీలు చేపట్టామని తెలిపారు. ఐఏఎస్ అధికారుల సర్వీసులో జిల్లా కలెక్టర్లుగా పని చేయటమే అత్యంత కీలకమైన అవకాశమని పేర్కొన్నారు. ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలుండే బాధ్యతలతోపాటు క్షేత్ర స్థాయిలో అన్ని అంశాలపై అవగాహన వస్తుందని, భవిష్యత్తులో ఇది ఉపయోగపడుతుందని చెప్పారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ఐఏఎస్ అధికారులు ఇక్కడి భాషతోపాటు తెలంగాణ సంస్కృతిలో కూడా భాగస్వాములు కావాలని సూచించారు.

మహిళా గ్రూపుల్లో సభ్యులను చేర్చేందుకు స్పెషల్ డ్రైవ్..
మహిళా స్వయం సహాయక సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని సీఎం రేవంత్ అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 64 లక్షల మంది సభ్యులున్నారని, కోటి మంది సభ్యులుగా చేరేలా స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని సూచించారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలనేది ప్రభుత్వ సంకల్పమని, ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలు అందించే లక్ష్యంతో పని చేయాలని చెప్పారు. ఆర్టీసీలో కొత్తగా అవసరమయ్యే అద్దె బస్సులను కూడా మహిళా సంఘాలకు ఇచ్చే విషయాన్ని పరిశీలించాలన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు అన్యాక్రాంతం కాకుండా కలెక్టర్లు కాపాడాలని సీఎం అన్నారు. అవసరమైతే వాటికి జియో ట్యాగింగ్ లాంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేసి నిఘా ఉంచాలన్నారు.

15లోగా 'ధరణి' సమస్యలకు పరిష్కారం
ధరణి సమస్యలను వీలైనంత తొందరగా పరిష్కరించాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు. కాగా, "ధరణి సమస్యల పరిష్కారానికి మార్చి 1 నుంచి 15 వరకు రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించింది. ఇందుకోసం ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేసింది. ఇప్పటివరకు 1,61,760 దరఖాస్తులను ప్రభుత్వం పరిష్కరించింది. కొత్తగా 1,15,308 దరఖాస్తులు వచ్చాయి" అని అధికారులు వివరించారు. దీంతో.. ధరణిలో దరఖాస్తులను తిరస్కరిస్తే అందుకు కారణాన్ని కూడా తప్పకుండా నమోదు చేసేలా చూడాలని సీఎం అన్నారు. పెండింగ్ దరఖాస్తులను ఆగస్టు 15లోగా పరిష్కరించాలని ఆదేశించారు. లక్ష మాఫీ రేపే!

పంట రుణాల మాఫీపై రైతులకు సీఎం రేవంత్‌రెడ్డి మరో శుభవార్త చెప్పారు. ఊహించిన దానికన్నా ముందే ఈ నెల 18 నుంచే అమలు చేస్తామని ప్రకటించారు. రూ.లక్ష లోపు ఉన్న రుణాల సొమ్మును ఆ రోజు సాయంత్రం కల్లా రైతుల ఖాతాల్లో వేస్తామన్నారు.

## కవితకు అస్వస్థత

న్యూఢిల్లీ, (నేటి ఫోకస్‌న్యూస్)-జూలై 16:
ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయ్యి తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మంగళవారం మధ్యాహ్నం వరకూ కూడా ఆరోగ్యంగానే ఉన్న ఆమె ఒక్కసారిగా అనారోగ్యంగా ఉన్నట్లు తీహార్ జైలు సిబ్బంది.. ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. దీంతో హుటాహుటిన జైలు నుంచి ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం దీన్ దయాల్ ఆస్పత్రిలో కవితకు చికిత్స అందిస్తున్నారు. అయితే కవితకు ఏమైంది..? ఏ విషయంలో ఆస్పత్రికి తీసుకెళ్లారనే దానిపై ఇంతవరకూ క్లారిటీ రాలేదు. ఆస్పత్రి వర్గాలు హెల్త్ బులెటిన్ రిలీజ్ చేసే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. దీంతో పాటు ఆస్పత్రి సూపరిడెంట్.. వైద్య బృందం కలిసి మీడియాతో మాట్లాడే ఛాన్స్ ఉందని ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఢిల్లీలోని బీఆర్ఎస్ నేతలను ఆస్పత్రికి పంపి.. ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని అగ్రనేతలు కోరారు. దీంతో గులాబీ నేతలు దీన్ దయాల్ ఆస్పత్రికి వెళ్తున్నారు. ఇవాళ రాత్రికి బీఆర్ఎస్ అగ్రనేతలు కేటీఆర్, హరీష్ రావులు ఢిల్లీకి వెళ్లడానికి సన్నాహాలు చేస్తున్నట్లుగా తెలిసింది. హెల్త్ బులెటిన్‌ను బట్టి ఢిల్లీకి వెళ్లాలా..? వద్దా..? అనేది నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది. మరోవైపు.. టీవీలు, సోషల్ మీడియాలో వార్తలు చూసిన బీఆర్ఎస్ కార్యకర్తలు, నేతలు, అభిమానులు కంగారుపడుతున్నారు. కవిత ఆరోగ్యంగా ఉండాలని కార్యకర్తలు దేవుడిని ప్రార్థిస్తున్నారు. ఇక సోషల్ మీడియా వేదికగా అయితే.. 'గెట్ వెల్ సూన్ అక్కా..' అంటూ పెద్ద ఎత్తున కామెంట్స్ చేస్తున్నారు.

## రేషన్ కార్డు లేకున్న ఆరోగ్యశ్రీ

(మొదటి పేజీ తరువాయి..)

అందించొద్దని అందరికీ సేవలు అందుబాటులో ఉంచాలన్నారు. ఆరోగ్య శాఖపై సమీక్షలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తెలంగాణలో రేషన్ కార్డు లేకపోయినా సరే ఆరోగ్యశ్రీ సేవలు అందాలని ఆ దిశగా విధి విధానాలు రూపొందించాలని రేవంత్ రెడ్డి సూచించారు. రేషన్ కార్డుకు, ఆరోగ్యశ్రీ కార్డుకు లింకు పెట్టొద్దన్నారు. తెలంగాణలో అందరికీ ఆరోగ్యశ్రీ కార్డులను అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో ప్రతీ ఒక్కరికీ డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేయాలని... ఆర్ఎంపీ, పీఎంపీలకు ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్ ఇవ్వాలని కూడా సూచించారు. దీనిపై అధ్యయనం చేసి కొత్త జీవో విడుదల చేయాలన్నారు. ఆర్ఎంపీ, పీఎంపీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగించేలా చర్యలు చేపట్టాలన్నారు సీఎం. రూరల్ ఏరియాలో పనిచేసే వైద్యులకు పారితోషకం ఎక్కువ అందించి ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని కూడా చెప్పుకొచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రతీ బెడ్‌కు ఒక సీరియల్ నెంబర్ ఉండేలా చర్యలు చేపట్టాలని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో సరైన వైద్య సదుపాయం అందేలా కలెక్టర్లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి ఆదేశించారు. హాస్పిటల్స్ మెయింటెనెన్స్ కోసం ప్రత్యేక వ్యవస్థ ఉండేలా చూడాలన్నారు. ఇదిలావుంటే ఆరోగ్య శ్రీకి రేషన్ కార్డుతో పని లేకుండా చేసిన సీఎం మిగతా వాటికి కూడా ఇదే సూత్రం వర్తింప జేయాలని మాజీ మంత్రి హరీష్‌రావు డిమాండ్ చేశారు. ముఖ్యంగా రైతు రుణమాఫీకి కూడా రేషన్ కార్డు ఇతర పత్రాలు లేకుండానే ఇవ్వాలని సూచించారు. రేషన్ కార్డు నిబంధన ఎత్తివేయాలని అన్నారు. రేషన్ కార్డుకు ఆరోగ్య శ్రీ లింకు పెట్టవద్దని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఇచ్చిన ఆదేశాలను స్వాగతిస్తున్నాం. ఇదే సూత్రాన్ని రైతు రుణమాఫీకి వర్తింపజేయాలనీ రేషన్ కార్డు నిబంధన ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నా. రేషన్ కార్డుతో సంబంధం లేకుండా పాస్ బుక్ నే రుణమాఫీ కి ప్రామాణికంగా?

## స్కానింగ్ సెంటర్లలో ఆకస్మిక తనిఖీలు

**- రాష్ట్ర మానిటరింగ్ కమిటీ బృందం చర్యలు**

వరంగల్, (నేటి ఫోకస్‌న్యూస్), జూలై 16:
రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశానుసారం హనుమకొండలోని పలు స్కానింగ్ సెంటర్లలో రాష్ట్ర మానిటరింగ్ కమిటీ బృందం డాక్టర్ జమున దేవి గారు, డాక్టర్ బిందు శ్రీ లు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నియంత్రణ చట్టం నియమాలను పాటిస్తున్న తీరు, అనుమతి పత్రాలు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు, భ్రూణహత్యలు చట్టారీత్యా నిషేధమని ఇందుకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బాలికల నిష్పత్తి తగ్గుతున్న నేపథ్యంలో ఈ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామని తమ తనిఖీలోని విషయాలను కమిషనర్ కుటుంబ సంక్షేమ శాఖ అధికారికి అందజేస్తామన్నారు. స్కానింగ్ వచ్చిన గర్భిణీ స్త్రీలతో, వారి సహాయకులతో మాట్లాడి వారు వచ్చిన వివరాలను, రిఫర్ చేసిన వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రిఫర్ ల స్లిప్ లోని పూర్తి వివరాలను నింపి ఫామ్ ఎఫ్ తో పాటు భద్రపరచాలన్నారు. వారి తో పిహెచ్‌ఎన్ మంగమ్మ, డిఈఓ సందీప్ లు పాల్గొన్నారు.

## నిరుద్యోగ సమస్యలపై అఖిలపక్షం..

**- ఆర్.కృష్ణయ్య డిమాండ్**

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్), జూలై 16:
రాష్ట్రంలోని నిరుద్యోగుల సమస్యలపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డిని రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య కోరారు. నిరుద్యోగుల ఉద్యమాలపై నిర్బంధం సరికాదు అని కృష్ణయ్య పేర్కొన్నారు. నిరుద్యోగులపై లాఠీచార్జ్ చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. నీలం వెంకటేశ్ ఆధ్వర్యంలో జరిగిన నిరుద్యోగ జేఏసీ సమావేశంలో ఆర్.కృష్ణయ్య పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో విద్యార్థి నాయకులు వేముల రామకృష్ణ, గోరేగే మల్లేష్, మోదీ రాందేవ్, మధుసూదన్ రావు, శివకృష్ణ, వీరన్న, మణికంఠ, గోరేగే మల్లేష్ తదితరులు ప్రసంగించారు.

## సిఎం రేవంత్‌తో భూపేశ్ భగేల్ భేటీ

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్), జూలై 16:
సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ నేత, ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేష్ భగేల్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఇరువురు నేతలు పలు అంశాలపై చర్చించారు. ప్రధానంగా రైతురుణమాఫీపై సిఎం రేవంత్ రెడ్డి మాజీ సిఎం భగేల్‌కు వివరించినట్లు తెలుస్తోంది. అలాగే చత్తీగడ్‌లో ధాన్యం సేకరణ, రైతులకు సాయం తదితర అంశాలను అడగి తెలుసుకున్నట్లు సమాచారం.

## రేషన్‌కార్డు లేకపోయినా రుణమాఫీ

- వ్యవసాయ మంత్రి తుమ్మల స్పష్టీకరణ
- కుటుంబాల గుర్తింపునకు రేషన్‌కార్డు ప్రాతిపదిక

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్), జూలై 16:
రేషన్‌కార్డు లేకపోయినా బ్యాంకుల నుంచి స్వల్పకాలిక పంట రుణాలు తీసుకున్న కుటుంబానికి రూ.2 లక్షల రుణమాఫీ చేయనున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు తెలిపారు. రేషన్‌కార్డు కేవలం కుటుంబాన్ని నిర్ధారించేందుకు మాత్రమేనని చెప్పారు. ఈ నెల 18న సీఎం రేవంత్‌రెడ్డి 11.50 లక్షల మందికి సంబంధించిన లక్షలోపు రుణాలు దాదాపు రూ.6,800 కోట్లు ఒకేసారి మాఫీ చేస్తారని తెలిపారు. మంగళవారం సచివాలయంలో ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు.

గత ప్రభుత్వ మార్గదర్శకాలే..
'రుణమాఫీకి గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన మార్గదర్శకాలనే పాటించాలని నిర్ణయించాం. కుటుంబంలో ఎంతమంది సభ్యులున్నారని నిర్ధారించేందుకు రేషన్‌కార్డు ఒక్కటే ప్రామాణికం. ఒక కుటుంబంలో ఎంతమంది వ్యవసాయ రుణాలు తీసుకున్నారో గుర్తించేందుకే ఇది తప్పనిసరి. రేషన్‌కార్డులు లేని రుణ ఖాతాలు 6 లక్షల వరకు ఉన్నాయి. ఇలాంటి రైతుల ఇళ్లకు అధికారులు వెళ్లి పరిశీలించిన తర్వాత అర్హులను ఎంపిక చేసి రుణమాఫీ చేస్తారు. రేషన్‌కార్డులు లేనివారికి రుణమాఫీ జరగదని చేస్తున్న ప్రచారం తప్పు. రేషన్‌కార్డు లేకున్నా రుణమాఫీ జరుగుతుంది..'అని తుమ్మల వివరణ ఇచ్చారు. ఆ రుణాలు మాఫీ కావు: 'బ్యాంకుల్లో బంగారంతో పాటు పాస్‌బుక్ తాకట్టుపెట్టి తీసుకున్న స్వల్పకాలిక రుణాలను కూడా మాఫీ చేస్తాం. కానీ కేవలం బంగారం తాకట్టు పెట్టి తీసుకున్న రుణాల మాఫీ కావు. పీఎం కిసాన్ సమ్మాన్ యోజన పథకాన్ని ఆదాయం పన్ను చెల్లించే బడా వ్యక్తులను గుర్తించేందుకు వినియోగించుకుంటాం. ఆదాయపు పన్ను చెల్లించే వ్యాపారులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, సివిల్ సర్వీసెస్, గ్రూప్ 1,2,3 ఉద్యోగాల్లో ఉన్న అధికారులకు రుణమాఫీ ఉండదు. నెలకు లక్ష రూపాయలకు పైన వేతనం పొందేవారికి రుణమాఫీ వర్తించదు. ఇలాంటివి 17 వేల అకౌంట్లను గుర్తించాం. మహిళా గ్రూపు అప్పులకు మాఫీ వర్తించదు'అని మంత్రి చెప్పారు. 'గత ప్రభుత్వంలో తొలి విడత లక్ష రూపాయల రుణమాఫీని నాలుగు విడతల్లో చేశారు. రెండో విడత ప్రభుత్వంలో ఎన్నికల ముందు సగం మందికే మాఫీ చేశారు. వివిధ కారణాల వల్ల రూ.1,400 కోట్లు రైతుల ఖాతాల్లో పడకుండా వెనక్కు వచ్చాయి. రుణమాఫీ కాని రైతులు బ్యాంకుల్లోని తమ అప్పును రీషెడ్యూల్ చేసుకున్నారు. ఇలాంటి వారు కూడా ఈసారి రుణమాఫీ పొందనున్నారు. ఒక కుటుంబంలో ఎంతమంది రుణం తీసుకున్నా రూ.2 లక్షల వరకు మాఫీ అవుతాయి. రూ.2లక్షల కన్నా ఎక్కువ రుణాలు పొందితే కేవలం రూ.2 లక్షలు మాత్రమే మాఫీ అవుతుంది. అందులో మహిళలకు తొలి ప్రాధాన్యత నిస్తాం అని తుమ్మల తెలిపారు.

## మర్యాదతో మన్నన పొందండి

(మొదటి పేజీ తరువాయి..)

సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన కలెక్టర్లు, ఎస్పీల సదస్సులో పాల్గొనేందుకు హైదరాబాద్‌కు వచ్చిన అన్ని జిల్లాల ఎస్పీలు, పోలీస్ కమిష నర్లతో డీజీపీ జితేందర్ పోలీస్ కేంద్ర కార్యా లయంలో సమావేశమయ్యారు. డీజీపీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి రాష్ట్రంలోని అన్నియూనిట్ల ఉన్నతాధికారు లతో నిర్వ హించిన ఈ సమీక్షలో జితేందర్ పలు కీలక సూచనలు ఇచ్చారు. ప్రజావాణి దరఖాస్తుల్లోని ప్రజాసమస్యల పరిష్కారా నికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. డ్రగ్స్ అక్రమ రవాణాను అరికట్టాల్సిన అవ సరాన్ని నొక్కిచెప్పిన డీజీపీ, అవసరమైతే ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను నిర్వహించా లని ప్రతిపాదించారు. ఆయుధాల లైసెన్స్‌ల జారీపై జాగ్రత్త వహించాలని స్పష్టం చేశారు. సమావేశంలో శాంతి భద్రతల అడిషన ల్ డీజీ మహేశ్‌భగవత్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, అదనపు డీజీలు శిఖా గోయెల్, అభిలాష బిస్త్, వీవీ శ్రీనివాస్ రావు, విజయ్ కుమార్, స్టీఫెన్ రవీంద్ర, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి, రాచకొండ పోలీస్ కమిషనర్ జి. సుధీర్‌బాబుతో పాటు జోనల్ ఐజీలు, జిల్లా ఎస్పీలు పాల్గొన్నారు.

## విద్యుత్ కమిషన్ విచారణ జడ్జిని మార్చండి

న్యూఢిల్లీ, (నేటి ఫోకస్‌న్యూస్), జూలై 16:
విద్యుత్ ఒప్పందాల్లో అవకతవకలకు సంబంధించిన ఆరోపణలపై విచారణ జరిపేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ జడ్జిని మార్చాలని సుప్రీం కోర్టు సూచించింది. కమిషన్‌ను రద్దు చేయాలంటూ మాజీ సీఎం కేసీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై మంగళవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. జస్టిస్ నరసింహారెడ్డిని మార్చాలని తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు సూచించింది. జస్టిస్ నరసింహారెడ్డి స్థానంలో ఎవరిని నియమిస్తారో చెప్పాలని ప్రభుత్వ తరపు న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీని సుప్రీంకోర్ట్ ధర్మాసనం కోరింది. మెరిట్స్‌పైన జస్టిస్ నరసింహారెడ్డి విలేకరుల సమావేశంలో తన అభిప్రాయాన్ని వెల్లడించడంతో ఆయనను కొనసాగించకూడదని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. కాగా విద్యుత్ కమిషన్ జడ్జిని మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. మధ్యాహ్నం 2 గంటలకు కొత్త జడ్జి పేరును వెల్లడిస్తామన్న ప్రభుత్వ తరపు న్యాయవాది సింఘ్వీ సుప్రీంకోర్టుకు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్‌ను రద్దు చేయాలంటూ మాజీ సీఎం కేసీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్ట్ చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ విచారణ జరిపారు. కేసీఆర్ తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. విద్యుత్ విచారణ కమిషన్ నియామకంలో పరిధిని అతిక్రమించారని, ట్రిబ్యునల్స్ ఉండగా, విద్యుత్ కొనుగోలు ఒప్పందాలపై ఎలా న్యాయ విచారణ ఎలా వేస్తారని రోహత్గి వాదనలు వినిపించారు. కొత్త రాష్ట్రం ఏర్పడిన నేపథ్యంలో విద్యుత్ సంక్షోభం నేపథ్యంలో విద్యుత్ కొనుగోలు చేశామని, మార్కెట్ రేట్ కంటే తక్కువగా యూనిట్ రూ.3.90లకు మాత్రమే కొనుగోలు చేశారని చెప్పారు. 'నేను మాజీ ముఖ్యమంత్రిని. ఇప్పుడున్న సీఎం ఈ అంశంపై అనేక సార్లు ఆర్టీఐ వేశారు. ఇది కక్ష సాధింపు చర్య. విచారణకు ముందే దోషిగా తేలుస్తున్నారు. కమిషన్ ఛైర్మన్ మీడియా సమావేశం పెట్టి మరీ చెప్తున్నారు. రాజకీయ దురుద్దేశ్యంతో చేస్తున్నారు' అని చెబుతున్న కేసీఆర్ వాదనలను ముకుల్ రోహత్గీ వినిపించారు

## నగరంలో వరదలపై అప్రమత్తం

### రంగంలోకి దిగిన అత్యసవర బృందాలు

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్), జూలై 16:
గ్రేటర్ లో వాతావరణ శాఖ వర్ష సూచన జారీ చేయడంతో క్షేత్ర స్థాయిలో వరద ను ఎదుర్కోవడానికి అత్యవసర బృందాలు సిద్ధంగా ఉన్నాయి. వర్షాలు కురిసిన సందర్భంలో వాటర్ లాగింగ్ పాయింట్ వద్ద నీరు నిలిచి ఉండడం తో వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ జామ్ అవుతున్న నేపథ్యంలో జిహెచ్ఎంసి కమిషనర్, జోనల్ కమిషనర్లు ఎప్పటి కప్పుడు ఆదేశాలు జారీ చేసి అప్రమత్తం చేస్తున్నారు. అంతేకాకుండా సమీక్ష చేసి నిర్లక్ష్యం వహించిన క్షేత్ర స్థాయి అధికారులకు చర్యలకు హెచ్చరించడంతో అప్రమత్తంగా ఉంటున్నారు. తమ తమ పరిధిలో క్షేత్ర స్థాయి అధికారులు వాటర్ లాగింగ్ పాయింట్ లలో నీటి తొలగింపు కోసం నియమించిన మాన్సూన్ ఎమ్జంగ్÷న్సీ బృందాలు లేబర్ ను అప్రమత్తం చేసి నీటిని తొలగించడం జరుగుతుంది. వర్ష ప్రభావం వలన ఫ్లోటింగ్ మెటీరియల్ స్టాటిక్ బృందాలచే క్లీన్ చూపిస్తున్నారు. వర్షం నీరు వరద కాలువలో నిలువకుండా తొందరగా వెళ్లేందుకు చర్యలు తీసుకున్నారు. అంతేకాకుండా వాటర్ లాగింగ్ పాయింట్ వద్ద కూడా కొందరు ఒక షెల్టర్ కూడా ఏర్పాటు చేసుకున్నారు. పబ్లిక్ కు తెలియడానికి బ్యానర్ ఏర్పాటు చేసుకొని ఎప్పుడు వర్షం పడిన మేము సిద్ధం అంటూ తయారయ్యారు. వర్షం పడినప్పుడు వాటర్ లాగింగ్ పాయింట్ వద్ద నీరు నిలువకుండా వరద ను ఎప్పటి కప్పుడు తొలగించే విధంగా వెహికిల్ కు కూడా సిద్దం చేశారు. మాన్సూన్ ప్రణాళిక లో భాగంగా జోనల్ వారీగా టెండర్లు పిలవడం జరిగింది. మాన్సూన్ ఎమ్జంగ్÷న్సీ బృందాలు జిహెచ్ఎంసి వ్యాప్తంగా 254 మాన్సూన్ ఎమ్జంగ్÷న్సీ బృందాలు, 238 స్టాటిక్ బృందాలు ఏర్పాటు చేశారు. వీరితో పాటు సి ఆర్ ఎం పి 29, ఈ వి డి ఎం 30 బృందాలు పనిచేస్తున్నాయి. అయినప్పటికీ వరద కాలవలో ఎ÷-లోటింగ్ మెటీరియల్ ను తొలగించి నీరు నేరుగా వెళ్లేందుకు దానితో పాటు వర్షపు నీటి ద్వారా వచ్చిన ఇసుక, మట్టిని తొలిగించి రోడ్డు ను శుభ్రం చేశారు. జిహెచ్ఎంసి పరిధిలో వరద వలన ప్రజలకు ఇబ్బంది కలగకుండా జిహెచ్ఎంసి కమిషనర్ నిర్దిష్ట మైన చర్యలు తీసుకున్నారు.

# ప్రజలతో మమేకం కండి

- మానవీయ కోణంలో చర్య తీసుకోండి
- తెలంగాణ సంస్కృతిలో మీరూ భాగస్వామ్యం కండి
- ప్రజలకు కళ్లు చెవుల్లాగా మెదలండి
- క్షేత్రస్థాయి పర్యటనలతోనే సమస్యలకు పరిష్కారం
- కలెక్టర్ల సదస్సులో సిఎం రేంవత్ సూచన



హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్), జూలై 16:

ప్రభుత్వానికి కళ్లు, చెవులు మీరేనని కలెక్టర్లతో సిఎం రేవంత అన్నారు. కలెక్టర్లలో వివిధ రాష్ట్రాల నుంచి ఇక్కడికి వచ్చినవారు ఉన్నారు కనుక ప్రజల మనసెరిగి ప్రవర్తించాలని అన్నారు. వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చొరవ తీసుకోవాలని అన్నారు. సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలకు లబ్ది చేకూరేలా మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశించారు. తెలంగాణ సంస్కృతిలో భాగస్వామ్యమైతేనే సరైన సేవలందించవచ్చన్నారు. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, పోలీసు కమిషనర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. క్షేత్రస్థాయిలో ప్రజల ఆలోచన ఏంటో తెలుసుకోండి. ఏసీ గదులకే పరిమితమైతే మీకు కూడా సంతృప్తి ఉండదు. డిసెంబర్ 24న కలెక్టర్లతో తొలిసారి భేటీ నిర్వహించాం. ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించి లబ్దిదారులను గుర్తించాలని ఆదేశించాం. ఎన్నికల కోడ్ ముగియగానే కలెక్టర్ల బదిలీలు నిర్వహించాం. కలెక్టర్లలో వివిధ రాష్ట్రాలనుంచి ఇక్కడికి వచ్చినవారున్నారు. తెలంగాణ సంస్కృతిలో భాగస్వామ్యమైతేనే సరైన సేవలు అందించవచ్చు. తెలంగాణను మీ సొంత రాష్ట్రంగా భావించి పనిచేయాలి. ప్రజలకు లబ్ది చేకూరేలా మానవీయ కోణంలో నిర్ణయాలు ఉండాలి. ప్రజలు ఎప్పుడూ గుర్తుపెట్టుకునేలా పనిచేయాలని రేవంత్ అన్నారు. ఈ సమావేశంలో వివిధ అంశాలపై చర్చించనున్నారు. 9 కీలక అంశాలతో ప్రభుత్వం ఎజెండా రూపొందించింది. ప్రజాపాలన, ధరణి, వ్యవసాయం – కాలానుగుణ పరిస్థితులు, ఆరోగ్యం – సీజనల్ వ్యాధులు, వన మహోత్సవం, మహిళా శక్తి, విద్య, శాంతి భద్రతలు – ఇతర భద్రతాపరమైన అంశాలు, మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రచారం తదితర అంశాలను అందులో ఉన్నాయి. ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు.. పలు ముఖ్యమైన అంశాలపై అధికారులు వ్యవహరించాల్సిన తీరుపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు సీఎం దిశానిర్దేశం చేయనున్నారు. ప్రజాపాలన ద్వారా దరఖాస్తులు స్వీకరించి నిజమైన లబ్దిదారులను గుర్తించాలని ఆ సమావేశంలో ఆదేశించామని తెలిపారు. ప్రజలకు ప్రయోజనం చేకూరేలా మానవీయ కోణంలో మీ నిర్ణయాలు ఉండాలి. ఒక శంకరన్, ఒక శ్రీధరన్‌లా సామాన్య ప్రజలు ఎప్పుడూ గుర్తు పెట్టుకునేలా మీరు పనిచేయాలి. క్షేత్ర స్థాయిలో ప్రజల ఆలోచన ఏంటో తెలుసుకోండి.. మీ ప్రతీ చర్య ఇది ప్రజా ప్రభుత్వం అని ప్రజలకు తెలిసేలా ఉండాలి. ఈ ప్రజా ప్రభుత్వంలో పారదర్శక ప్రజాహిత పాలన అందించాలి. సంక్షేమం, అభివృద్ధిని బ్యాలెన్స్ చేస్తూ ముందుకు తీసుకెళ్ళాల్సిన బాధ్యత మీపైనే ఉంది. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిందే' అని సీఎం స్పష్టం చేశారు. ప్రతీ పేద విద్యార్థి కోసం ప్రభుత్వం ప్రతీ నెలా రూ.85వేలు ఖర్చు పెడుతోందన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో విద్యా వ్యవస్థ అత్యంత కీలకమన్నారు. విద్యావ్యవస్థ దెబ్బతినకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ప్రభుత్వ స్కూళ్లు, ప్రభుత్వ ఆసుపత్రులను పర్యవేక్షించాల్సిన బాధ్యత కలెక్టర్లు తీసుకోవాలన్నారు. కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్లు బదిలీ అయితే.. విద్యార్థులు సొంత కుటుంబ సభ్యుడిలా స్పందించారని.. అలాగే కలెక్టర్లు బదిలీ అయినా ప్రజల నుంచి అలాంటి స్పందన వచ్చేలా పనితనం ఉండాలని తెలిపారు. ప్రజావాణి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. ఆరు గ్యారంటీలను పారదర్శకంగా అమలు చేసే బాధ్యత కలెక్టర్లపైనే ఉందన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం అని ప్రజలకు విశ్వాసం కల్పించాలని కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, సిఎస్ శాంతి కుమారి, వివిధ జిల్లాల కలక్టర్లు,ఎస్పీలు, ఇతర ఉన్నతస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# బంగారం బాండ్ల ద్వారా ఆదాయం

- రక్షణతో పాటు ఆదాయంపై దృష్టి

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్), జూలై 16:

దేవుడికి కానుకల రూపంలో వచ్చిన బంగారం బాండ్లుగా మార్చడం ద్వారా రక్షణతో పాటు, ఆదాయాన్ని సమకేర్చుకోవాలని దేవాదాయశాక చోయిస్తోంది. దశల వారీగా మరింత బంగారాన్ని బాండ్లలోకి మార్చాలని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ కసరత్తు చేస్తోంది. భక్తుల నుంచి కానుకల రూపంలో వచ్చిన బంగారం, వెండిని కడ్డీలుగా మార్చి ఎప్పటికప్పుడు ఆ శాఖ బ్యాంకు లాకర్లలో నిల్వ చేస్తోంది. రిజర్వు బ్యాంకు తీసుకువచ్చిన గోల్డ్ బాండ్ల పథకంలోకి మార్చటం ద్వారా భద్రతాపరమైన భరోసాతో పాటు వడ్డీ రూపంలో దేవాలయాలకు అదనపు ఆదాయం సమకూరనుంది. రాష్ట్రంలోని అన్ని ప్రధాన ఆలయాల్లో బంగారం, వెండి నిల్వలు ఏటేటా పెరుగుతున్నాయి. గత ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి 825 కిలోల బంగారం నిల్వలు ఉన్నట్లు ఆ శాఖ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. వీటిలో ఆభరణాలు మినహా ఎక్కువ భాగాన్ని రిజర్వు బ్యాంకుకు చెందిన మింట్ కాంపౌండ్‌లో కరిగించి, ముద్దలుగా నిల్వచేస్తున్నారు. విడిగా ఉన్న బంగారాన్ని బాండ్లుగా మారుస్తున్నారు. ఇప్పటి వరకు 124 కిలోల బంగారాన్ని బ్యాంకుల్లో బాండ్లుగా భద్రపరిచినట్లు సమాచారం. త్వరలో మరింత బంగారాన్ని బాండ్లుగా మార్చేందుకు కసరత్తు చేస్తున్నారు. వెండి బాండ్లు లేకపోవటంతో ముద్దలుగా చేయించి భద్రం చేస్తున్నారు. ఆలయాల అభివృద్ధి పనులకు, ఆలయ తీర్థకైంకర్యాలకు అవసరమైన వస్తువులను తయారు చేయించేందుకు వెండి ఉపయోగిస్తున్నట్లు ఓ అధికారి వివరించారు. కొన్నిచోట్ల మాత్రం దేవుడికి వచ్చిన కానుకలను ఒకటి, అయిదు, పది గ్రాముల డాలర్లుగా మార్చి ఆలయాల్లోనే విక్రయిస్తున్నారు. ఇటీవలే ఆ ప్రయోగానికి దేవాదాయశాఖ శ్రీకారం చుట్టింది.

# అంగన్‌వాడీలకు పదవీ విరమణ ప్రయోజనం

- టీచర్‌కు రూ.2లక్షలు, సహాయకులకు రూ.లక్ష చొప్పున రిటైర్మెంట్ బెనిఫిట్స్
- మంత్రి సీతక్క ప్రకటన

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్), జూలై 16:

తెలంగాణ ప్రభుత్వం అంగన్ టీచర్లు, హెల్పర్లకు గుడ్ న్యూస్ చెప్పింది. పదవీ విరమణ పొందే అంగన్వాడీ టీచర్‌కు రెండు లక్షలు, సహాయకులకు రూ. లక్ష చొప్పున రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని ప్రకటించింది. ఈ మేరకు రహమత్ నగర్‌లో జరిగిన అమ్మమాట – అంగన్ వాడీ బాట కార్యక్రమంలో మంత్రి సీతక్క ప్రకటించారు. రెండు మూడు రోజుల్లో జీవో ఇస్తామని చెప్పారు. అంగన్ వాడీ సిబ్బందికి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామన్నారు. జీవో 10 రద్దు చేయాలని,తమ సమస్యలను పరిష్కరించాలని అంగన్ వాడీ టీచర్లు,హెల్పర్లు, గత కొన్ని రోజులుగా ఆందోళన చేస్తున్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు. జూలై 15న సీఐటీయూ ఆధ్వర్యంలోరాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్‌ఎమ్మెల్యేల ముట్టడికి యత్నించారు అంగన్ వాడీలు. ఈ క్రమంలో ప్రభుత్వం నుంచి ప్రకటన రావడంతో అంగన్ వాడీలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# గిరి ప్రదక్షిణం కోసం ప్రత్యేక బస్సు

- ఇసిఐఎల్ నుంచి అరుణాచలానికి 19న ఆర్టీసీ సర్వీస్

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్), జూలై 16:

పవిత్ర పుణ్యక్షేత్రమైన అరుణాచలంకు ఈసీఐఎల్ కుషాయిగూడ నుంచి ప్రత్యేక ఆర్టీసీ బస్సు నడపనున్నట్లు కుషాయిగూడ డిపో మేనేజర్ పి.చంద్రకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 19న సాయంత్రం 7గంటలకు ఈ బస్సు ఈసీఐఎల్ నుంచి బయలుదేరి నాగారం, నేరేడ్‌మెట్, మల్కాజిగిరి, తార్నాక, ఎంజీబీఎస్ మీదుగా కాణిపాకం, గోల్డెన్‌టెంపుల్ దర్శనం అనంతరం పౌర్ణమి రోజున 21న ఉదయం అరుణాచలం చేరుకుని భక్తుల గిరిప్రదక్షిణం పూర్తిచేసుకుని అదే రోజు సాయంత్రం అక్కడి నుంచి తిరిగి బయలుదేరి, 22న ఉదయం బస్సు ఈసీఐఎల్‌కు చేరుకుంటుందని డీఎం తెలిపారు. ప్రత్యేక బస్సులో ఒకొక్కరికి (పిల్లలు/పెద్దలు)టికెట్ ధర రూ.3790లుగా నిర్ణయించారని పేర్కొన్నారు. దర్శనం, భోజనం, వసతి ఖర్చులు ప్రయాణికులే భరించుకోవాలని తెలిపారు. ఆసక్తిగల ప్రయాణీకులు టికెట్స్ బుకింగ్ కోసం ఆన్‌లైన్‌లో గానీ, ఈసీఐఎల్ బస్‌టర్మినల్, నెరెడ్‌మెట్, నాగారం, మల్కాజిగిరిలోని ఏటీబీ ఏజెంట్ కౌంటర్‌లలో సంప్రదించి టికెట్ బుక్ చేసుకోవాలన్నారు.

# నవీపేట్‌లో తీవ్ర విషాదం

## రైలు కింద పడి దంపతుల బలవన్మరణం

నిజామాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్), జూలై 16:

నవీపేట్ మండలంలోని విషాదం నెలకొంది. ఫక్రాబాద్ రైల్ పట్టాలపై బార్యా భర్తలు ఆత్మహత్య చేసుకున్నారు. మృతులు పొత్తంగల్ మండలంలోని హెగ్‌డోలీ గ్రామానికి చెందినవారు. అనీల్ , శైలజ అనే దంపతులు చనిపోయే ముందు సెల్ఫీ వీడియో తీసి బంధువులకు, కోటగిరి పోలీసులకు పంపించారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు లోకేషన్‌ను ట్రేస్ చేశారు. ఆ పరిసర ప్రాంతాల్లో గాలించినా ఆచూకి లభించలేదు. చివరికి ఫకీరాబాద్ మిట్టపల్లి రైల్వేలైన్‌లో ఇద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయి. తాము ఆత్మహత్య చేసుకోడానికి తమ పిన్ని కారణమని శైలజ తెలిపింది. తన అత్త మామలు ఎలాంటి తప్పు చేయలేదని వారిని ఇబ్బంది పెట్టకూడదని విజ్ఞప్తి చేసింది. తమ పిన్ని తనపై తప్పుడు ప్రచారం చేస్తోందని శైలజ ఆవేదన వ్యక్తం చేసింది. వివాహానికి ముందు తప్పుడు పని చేసినట్లు ఆమె ఒప్పుకుంది. ఆ విషయం తన భర్తకు కూడా తెలుసునని, తన తప్పును అంగీకరించి తనను వివాహం చేసుకున్నాడని, అయినా తమ పిన్ని తనపై దుష్ప్రచారం చేస్తోందని.. ఎంత చెప్పినా వినకుండా ప్రచారం చేస్తోందని దీంతో మనస్తాపం చెంది ఇద్దరం ఆత్మహత్య చేసుకుంటున్నామని శైలజ వీడియోలో పేర్కొంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# తమిళనాడులో దారుణం

## – ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురి హత్య

చెన్నై, (నేటి ఫోకస్‌న్యూస్), జూలై 16:

తమిళనాడులోని కడలూరు జిల్లాలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు హత్యకు గురయ్యారు. గుర్తు తెలియని వ్యక్తులు ముగ్గురినీ హతమార్చి, వారి శవాలకు నిప్పంటించారు. ఓ ఇంట్లో దుర్గంధం రావడం గమనించిన చుట్టుపక్కల వారు... పోలీసులకు సమాచారం ఇవ్వగా, విషయం వెలుగుచూసింది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా.. కడలూరు జిల్లా కారామణికుప్పం ప్రాంతానికి చెందిన కమలీశ్వరి (60) అనే వితంతువుకు ఇద్దరు కుమారులు. పెద్దకుమారుడు సురేంద్రకుమార్ (42) కాకినాడలో ఉండగా, రెండో కుమారుడు సుగంధకుమార్ (40) హైదరాబాద్‌లో ఐటీ సంస్థలో పనిచేస్తున్నాడు. పది రోజుల క్రితం సుగంధకుమార్ తన తొమ్మిదేళ్ల కుమారుడు నిశాంత్ కుమార్‌తో కారామణికుప్పం వచ్చాడు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం కమలీశ్వరి నుంచి దుర్వాసన రావటంతో చుట్టుపక్కల వారు నెల్లికుప్పం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఇంటి తాళం పగులగొట్టి లోపలకు వెళ్ళి చూడగా.. వేర్వేరు గదుల్లో కమలీశ్వరి, ఆమె కుమారుడు సుగంధకుమార్, మనవడు నిశాంత్‌కుమార్ వళ్లంతా కాలి శవాలుగా పడి వున్నారు. ఆ గదుల్లో అక్కడక్కడా రక్తపు మరకలు ఉండటంతో ఆ ముగ్గురినీ గుర్తు తెలియని వ్యక్తులు హత్యచేసి నిప్పంటించి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఇలా తాళం వేసిన ఇంటిలో శవాలుగా లభించడంతో కారామణికుప్పంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. నెల్లికుప్పం పోలీసులు మృతదేహాలను కడలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి హంతకుల ఆచూకీ కోసం తీవ్రంగా గాలిస్తున్నారు.

# రిపబ్లికన్ పార్టీ ఉపాధ్యక్ష అభ్యర్థిగా జేమ్స్ డేవిడ్ వాన్స్

- అధికారికంగా ప్రకటించిన అధ్యక్ష అబ్యర్థి ట్రంప్
- వాన్స్ భార్య ఉషా చిలుకూరి.. ఎపి మూలాలనున్న వ్యక్తి



వాషింగ్టన్, (నేటి ఫోకస్ న్యూస్), జూలై 16:

అమెరికా అధ్యక్ష ఎన్నికలు నవంబర్‌లో జరగనున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అధ్యక్ష అభ్యర్థిగా డొనాల్డ్ ట్రంప్ పేరును రిపబ్లికన్ పార్టీ అధికారికంగా ఖరారు చేసింది. మిల్వాకీలో సోమవారం జరిగిన సదస్సులో ట్రంప్‌కు నామినేషన్‌ను కూడా అందజేసింది. దీంతో ట్రంప్ తన ఉపాధ్యక్ష అభ్యర్థిగా అత్యంత విధేయుడైన జేమ్స్ డేవిడ్ వాన్స్ పేరును ప్రకటించారు. కాగా డేవిడ్ వాన్స్ భార్య భారతీయ–అమెరికన్. ఆమె పేరు ఉషా చిలుకూరి వాన్స్. ఆమె మూలాలు మన ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్నాయి. ఆమె తల్లిదండ్రులు భారతీయ వలసదారులుగా శాన్ ఫ్రాన్సిస్కోలో స్థిరపడ్డారు. ఉషా 1986లో పుట్టారు. ఆమె ఉన్నత విద్య అభ్యసించారు. ప్రస్తుతం శాన్ ఫ్రాన్సిస్కోలోని ఒక ప్రతిష్టాత్మక సంస్థలో కార్పొరేట్ న్యాయవాదిగా పనిచేస్తున్నారు. న్యూయార్క్ టైమ్స్ ప్రకారం.. ఆమె యేల్ విశ్వవిద్యాలయం నుంచి హిస్టరీలో బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేశారు. కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో మాస్టర్ ఆఫ్ ఫిలాసఫీ డిగ్రీని పొందారు. ఉషా వాన్స్ వృత్తిపరంగా కూడా మంచి ట్రాక్ రికార్డును కలిగివున్నారు. న్యాయవాదిగా నామినేట్ అవ్వడానికి ముందు ఆమె సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జాన్ రాబర్ట్స్, బ్రెట్ కవనాగ్ వద్ద సహాయకురాలిగా పనిచేశారు. అంతేకాదు యేల్ జర్నల్ ఆఫ్ లా అండ్ టెక్నాలజీకి మేనేజింగ్ ఎడిటర్‌గా, ది యేల్ లా జర్నల్ ఎగ్జిక్యూటివ్ డెవలప్‌మెంట్ ఎడిటర్‌గా కూడా పని చేశారు. ఆమె తర్వాత ముంగెర్, టోల్లెస్, ఓల్సన్ సంస్థలకు కార్పొరేట్ న్యాయవాదిగా పనిచేశారు. యేల్ యూనివర్సిటీలో నాలుగేళ్లపాటు పాఠ్యేతర కార్యకలాపాలు నిర్వహించిన తర్వాత కేంబ్రిడ్జ్ నుంచి ఉషా చిలుకూరికి గేట్స్ ఫెలోషిప్ దక్కింది. దీంతో ఆమె తన అధ్యయనాలను కొనసాగించారు. కేంబ్రిడ్జ్‌లో వామపక్ష, ఉదారవాద బృందాలతో కలిసి పనిచేశారు. 2014లో డెమొక్రాట్ పార్టీ సభ్యురాలిగా ఆమె రిజిస్టర్ అయ్యారు. కాగా యేల్ లా స్కూల్‌లో స్కాలర్‌షిప్ పొందిన జేమ్స్ డేవిడ్ వాన్స్‌తో ఉషా చిలుకూరికి పరిచయం అయ్యింది. ఒకరినొకరు ఇష్టపడడంతో 2014లో ఈ జంట కెంటుకీలో పెళ్లి చేసుకున్నారు. ఒక హిందూ పూజారి ప్రత్యేక నిర్వహించిన వేడుకలో ఇద్దరూ వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. ఉషా వాన్స్ తన భర్త జేమ్స్ డేవిడ్ జాతీయ స్థాయి నాయకుడిగా ఎదగడంలో కీలక పాత్ర పోషించారు. అమెరికా గ్రామీణంలో దిగజారుతున్న పరిస్థితులపై ఆయన ఆలోచనలకు ఒక రూపం తీసుకొచ్చి 'హిల్‌బిల్లీ ఎలిజీ' పేరిట బుక్‌గా రూపాంతరం చెందించారు. ట్రంప్ కుటుంబానికి వాన్స్ ఎలా దగ్గరయ్యారు వంటి ఆసక్తికరమైన విషయాలను ఇందులో పొందుపరిచారు. 2016లో ఈ బుక్ అమెరికాలో అత్యధికంగా అమ్ముడుపోయిన పుస్తకాల్లో ఒకటిగా నిలిచింది. గ్రామీణ అమెరికా ప్రజలు ట్రంప్‌ను ఏవిధంగా అధికారంలోకి తీసుకొచ్చారో ఈ బుక్‌లో వివరించారు. ఇక ఒహియో సెనేట్ సీటులో గెలుపు కోసం డేవిడ్ వాన్స్ ప్రయత్నిస్తున్నప్పుడు కూడా ఆమె తనవంతు సహకారం అందించారు. జేమ్స్ డేవిడ్ వాన్స్–ఉషా చిలుకూరి వాన్స్ దంపతులకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. వారి పేర్లు ఇవాన్( 6), వివేక్(4), మిరాబెల్(2). రిపబ్లికన్ పార్టీ ఉపాధ్యక్ష అభ్యర్థిగా తన భర్త ఎంపికైన నేపథ్యంలో ఆమె మాట్లాడుతూ.. మా జీవితాల్లో ఏ మార్పు రావాలని కోరుకోవడం లేదు. కానీ జేమ్స్‌పై నాకు నమ్మకం ఉంది. అతనంటే నాకు చాలా ప్రేమ. జీవితంలో ఏం జరుగుతుందో వేచిచూద్దాం' అని ఒక ఇంటర్వ్యూలో ఆమె చెప్పారు. మరో ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. 'నేను మతపరమైన కుటుంబంలో పుట్టి పెరిగాను. నా తల్లిదండ్రులు హిందువులు. హిందూమతం వారిని మంచి తల్లిదండ్రులను చాలా మంచి వ్యక్తులుగా మార్చింది. అది చూస్తూ నేను పెరిగాను. జేమ్స్ వాన్స్ దేని కోసం ఆరాటపడుతున్నాడో నాకు. అది అతనికి సరైనదనిపించింది' అని ఆమె చెప్పారు. కాగా అమెరికా రాజకీయ వ్యవస్థలో భారతీయుల ప్రాబల్యం, మన సంస్కృతికి అక్కడి రాజకీయ నాయకులు ఇస్తున్న ప్రాధాన్యత ఎంతో తెలియజేస్తోంది. ఉపాధ్యక్ష అభ్యర్థిగా ఒహాయో సెనేటర్ జె.డి.వాన్స్ పేరును ట్రంప్ ప్రకటించారు. మిడిల్‌టన్‌లో జన్మించిన జె.డి.వాన్స్ మెరైన్ విభాగంలో అమెరికాకు సేవలందించారు. కఠినమైన ఆర్థిక పరిస్థితుల మధ్య పెరిగారు. వాన్స్ తండ్రి చిన్నప్పుడే వారిని వదిలి వెళ్లిపోయారు. తల్లి మాదకద్రవ్యాలకు బానిసయ్యారు. దీంతో వాన్స్ తాతయ్య దగ్గర పెరిగారు. ఒహాయో స్టేట్ యూనివర్సిటీ, యేల్ లా విశ్వవిద్యాలయం నుంచి పట్టభద్రుడయ్యారు. యేల్ లా జర్నల్‌కు సంపాదకుడిగా ఉన్నారు. ఆయన రచించిన 'హిల్‌బిల్లీ ఎలెజీ' పుస్తకం అత్యధికంగా అమ్ముడు కావడంతో పాటు సినిమాగా రూపొందింది. సాంకేతికత, ఆర్థిక రంగాల్లో ఆయన విజయవంతమైన వ్యాపారవేత్త కూడా. 39 ఏళ్ల వాన్స్ 2022లో అమెరికా సెనేట్‌కు ఎన్నికయ్యారు. మొదట్లో ట్రంప్ విధానాలను విమర్శిస్తూ వచ్చి చివరకు విధేయుడిగా మారారు. యేల్ లా స్కూల్‌లోనే ఉషా, జె.డి.వాన్స్ తొలిసారి కలుసుకున్నారు. 2014లో కెంటకీలో వారు వివాహం చేసుకున్నారు. ప్రత్యేకంగా హిందూ సంప్రదాయంలోనూ పెళ్లి చేసుకోవడం విశేషం.



# ఉగ్రదాడిలో నలుగురు సైనికుల వీరమరణం

- ఉగ్రవాదుల ఏరివేతకు ఆర్మీకి పూర్తి స్వేచ్ఛ: రాజ్‌నాథ్

శ్రీనగర్, (నేటి ఫోకస్ న్యూస్), జూలై 16:

జమ్మూ–కాశ్మీర్‌లోని దోడాలో ఉగ్రవాదులతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు భారత ఆర్మీ సైనికులు వీరమరణం పొందిన నేపథ్యంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ రంగంలోకి దిగారు. ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేదీతో మాట్లాడారు. నలుగురు సైనికులు అమరులు అయిన నేపథ్యంలో ఎలాంటి చర్యలైనా తీసుకునేందుకు స్వేచ్ఛ ఇస్తున్నట్టు ఆర్మీ చీఫ్‌కు రక్షణమంత్రి చెప్పారు. ఇక ఎన్‌కౌంటర్‌కు సంబంధించి దోడాలో పరిస్థితులు, కొనసాగుతున్న ఆపరేషన్ గురించి అడిగి తెలుసుకున్నారు. కాశ్మీర్‌లోని దోడా జిల్లాలో మంగళవారం తెల్లవారుజామున సాయుధ ఉగ్రవాదులతో భారత ఆర్మీ, జమ్మూ కాశ్మీర్ ప్రత్యేక పోలీసు బలగాలు సంయుక్తంగా ఎన్‌కౌంటర్ ఆపరేషన్ చేశారు. అయితే ఈ ఆపరేషన్‌లో ఒక అధికారితో సహా నలుగురు సైనికులు అసువులు బాశారు. పలువురికి గాయాలు అయినట్టు ఆర్మీ వర్గాలు తెలిపాయి. రాత్రి 9 గంటల సమయంలో ఎన్‌కౌంటర్ మొదలైంది. అయితే ఉగ్రవాదులు దొంగదెబ్బ తీయడంతో నలుగురు జవాన్లు కోల్పోవాల్సి వచ్చిందని తెలుస్తోంది. జమ్మూ ప్రాంతంలో ఇటీవల జరిగి రెండో అతిపెద్ద దాడి ఇదేనని అధికారులు చెబుతున్నారు. గతవారం కథువాలో ఐదుగురు సైనికులు మరణించారని, ఆ తర్వాత ఇదే అతిపెద్ద ఎన్‌కౌంటర్ అని చెప్పారు. కాగా జమ్మూ ప్రాంతంలో తీవ్రవాదాన్ని నిర్మూలించేందుకు ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలను పూర్తి స్థాయిలో చేపట్టాలని ప్రధాని నరేంద్ర మోదీ గత నెలలో ఆర్మీని కోరారు. దీంతో బలగాలు రంగంలోకి దిగి జ్వలెడ పడుతూ ఉగ్రమూకలను ఏరివేస్తున్నాయి.

నేటి ఫోకస్ న్యూస్
బుధవారం 17, జూలై 2024




## సుదీప్ మ్యాక్స్ టీజర్ విడుదల

కన్నడ నటుడు కిచ్చా సుదీప్ నటించిన 'మ్యాక్స్' సినిమా నుండి టీజర్ విడుదలైంది. విజయ్ కార్తికేయ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకి అజనీష్ లోక్ నాథ్ సంగీతం అందించారు. సుదీప్ రెండు కత్తులను పట్టుకొని తనపైకి వచ్చిన వాళ్ళని నరకడానికి వెళుతూ ఉండటాన్ని ఎలివేట్ చేస్తూ చూపించారు. తెలుగు నటుడు సునీల్, వరలక్ష్మి శరత్ కుమార్ లు ఈ సినిమాలో ముఖ్య పాత్రలు పోషిస్తున్నట్టుగా ఈ టీజర్ చూస్తే అర్థం అవుతోంది. ఇదొక యాక్షన్ నేపథ్యంలో వచ్చే సినిమాగా అర్థం అవుతోంది.

## ఆసక్తికరంగా కిరణ్ అబ్బవరం 'క' టీజర్



కిరణ్ అబ్బవరం పుట్టిన రోజు సందర్భంగా అతను నటించిన 'క' సినిమా టీజర్ విడుదలైంది. కిరణ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేసిన సినిమా ఈ 'క'. దీనికి సుజీత్, సందీప్ ద్వయం దర్శకత్వం వహించారు, చింతా గోపాలకృష్ణ రెడ్డి నిర్మాత. టీజర్ చూస్తే ఈ సినిమాలో విషయం వున్నట్టుగా కనపడుతోంది, అలాగే ఇది వైవిధ్యమైన కథతో వస్తున్నట్టుగా కూడా అర్థం అవుతోంది. సాయంత్రం మూడు గంటలకే చీకటి పడుతున్న కృష్ణగిరి అనే వూరిలో ఏమి జరుగుతోంది. ఆ వూరిలో జరుగుతున్న మిస్టరీ ఏంటి. సినిమాలో పోస్ట్ మేన్‌గా కనపడిన కిరణ్ అబ్బవరం చాలా కొత్తగా కనపడుతున్నాడు. అతను ఇంతకు ముందు చేసిన సినిమాలకి ఈ సినిమాలో చేసిన పాత్రకి చాలా వైవిధ్యం కనపడుతోంది. పోస్ట్ మేన్ ఎందుకు ఇతరులకి వచ్చే ఉత్తరాలు చదువుతున్నారు, ఎవరు అతను, ఆ వూరు ఏదైనా పనిపైన వచ్చాడా? చాలా ఆసక్తికరంగా వున్న 'క' టీజర్. త్వరలోనే విడుదల కానున్న ఈ సినిమా తెలుగుతో పాటు, కన్నడ, మలయాళం, తమిళం, హిందీ భాషల్లో కూడా విడుదలవుతోంది.



## డార్లింగ్ ప్రీరిలీజ్ ఈవెంట్..

### సినిమా విజయం సాధించాలి: హీరో నాని

ప్రియదర్శి, నభా నటేష్ జంటగా నటిస్తున్న యూనిక్ రొమాంటిక్ కామెడీ ఎంటర్ టైనర్ 'డార్లింగ్' మూవీకి అశ్విన్ రామ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ నెల 19న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ ఘనంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించింది. నేచురల్ స్టార్ నాని అతిథిగా హాజరైన ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్ గా జరిగింది. నాని మాట్లాడుతూ 'డార్లింగ్ టీజర్, ట్రైలర్ చాలా ఎంటర్ టైనింగ్‌గా వున్నాయి. ఈ మధ్య యాక్షన్ సినిమాలు ఎక్కువైపోయి కామెడీ, లవ్ స్టొరీలని మిస్ అవుతున్నాం. లాస్ట్ ఇయర్ లవ్ స్టొరీ, ఎమోషన్ కలిపి హాయ్ నాన్నతో వచ్చాను. ఈ ఏడాది దర్శి లవ్ స్టొరీ, కామెడీ కలిపి డార్లింగ్ తో వస్తున్నారు. ఈ సినిమా పెద్ద బ్లాక్ బస్టర్ కావాలి. కామెడీ, ఎమోషన్, లవ్, యాక్షన్..ఇలా అన్నీ జోనర్ సినిమాలు రావాలి. దర్శి లాంటి ట్యాలెంటెడ్ యాక్టర్ అలాంటి డిఫరెంట్ స్జబెక్ట్స్ సెలెక్ట్ చేసుకోవడం చాలా హ్యాపీగా వుంది. స్ప్లిట్ పర్సనాలిటీ కాన్సెప్ట్ అదిరిపోయింది. లేడి అపరిచితుడు. ఇలాంటి కాన్సెప్ట్ తో సరిగ్గా చేస్తే ఎంత లాఫ్టర్ జనరేట్ చేయొచ్చో వూహించగలను. ట్రైలర్ చూస్తుంటే పర్ఫెక్ట్ ఎంటర్ టైనర్ అనిపిస్తుంది. ఇది అద్భుతంగా వుండాలని కోరుకుంటున్నాను. దర్శి అంటే నాకు చాలా ఇష్టం. హాయ్ నాన్న గోవా షూటింగ్‌లో ఓ రోజు సరదాగా బయటికి వెళ్లాం. సరదాగా కబుర్లు చెప్పుకున్నాం. తను చేసే నటన, పాత్రలు ఇష్టం. ఈ డికేడ్‌లోనే నాకు మోస్ట్ ఫేవరేట్ ఫిల్మ్ బలగం. బలగం హీరో ఫ్యాన్‌గా ఈ ఈవెంట్‌కి వచ్చాను. డార్లింగ్ కూడా దర్శి కెరీర్ లో ఒక మైల్ స్టోన్ అవ్వాలని కోరుకుంటున్నాను. డార్లింగ్ టీం అందరికీ ఆల్ ది బెస్ట్' తెలిపారు. ప్రియదర్శి మాట్లాడుతూ 'చిన్నప్పుడు చిరంజీవిని చూసి యాక్టర్ కావాలని ఇన్స్పిరేషన్ అయితే ఇప్పుడు నాని అన్న ఇన్స్పిరేషన్. ఎలాంటి బ్యాగ్ గ్రౌండ్ లేకుండా సినిమాల్లోకి రావాలనుకునే ఇప్పటి జనరేషన్ కి నాని ఇన్స్పిరేషన్. కల్కి సినిమాలా ఆలోచిస్తే నాని అన్న రథం నడిపే కృష్ణుడైతే ఆ దారిలో వెళ్ళే అర్జునుడిలా, నానిని ఫాలో అవుతున్నా. ఇంత ఇన్స్పిరేషన్ ఇస్తున్నందుకు థాంక్ యూ. డార్లింగ్ తో తెలుగు సినిమా అశ్విన్‌ని అడాప్ట్ చేసుకుంటుంది. నభా తీసుకొచ్చిన స్పిరిట్ ట్యాలెంట్ రాఘవ క్యారెక్టర్‌ని మోటివేట్ చేసింది. తను రెండేళ్ళ తర్వాత ఒక ఫ్లేమ్‌లా తిరిగొచ్చారు. ఇక నుంచి తిరుగుండదు. ప్రేక్షకుడు ఇచ్చిన టైమ్‌కి వాల్యూ యాడ్ చేయాలని అనుకుంటా. ఒక మంచి సినిమా మీకు మళ్ళీ తిరిగివ్వాలి. మీరు మాకిస్తున్న ప్రేమని రెండితలు తిరిగివ్వాలని నేను అనుకుంటున్నాను' అన్నారు. డైరెక్టర్ అశ్విన్ రామ్ మాట్లాడుతూ 'కొత్త దర్శకులకు కొత్త కథలు రాసుకునే స్ఫూర్తిని నమ్మకాన్ని ఇచ్చే హీరో నాని. మా ప్రొడ్యూసర్స్ నిరంజన్, చైతన్య కంటెంట్‌ని బలంగా నమ్మారు. చాలా సపోర్ట్ చేశారు. డార్లింగ్ నాకు చాలా స్పెషల్ ఫిలిం. దర్శి సపోర్ట్ మర్చిపోలేను. కంటెంట్ ని చాలా స్టాం÷−రగ్ గా నమ్మారు. డార్లింగ్ లో కొత్త నభాని చూస్తారు' అన్నారు. నభా నటేష్ మాట్లాడుతూ 'డార్లింగ్ సినిమా నాకు ఓ ఎమోషన్. ఇందులో నా డ్రీం రోల్ చేశాను. అశ్విన్ అద్భుతమైన స్క్రిప్ట్ రాశారు. ఇంకా గొప్పగా తీశారు. జూలై 19న డార్లింగ్ మ్యాజిక్ చూస్తారు. దర్శితో నటించడం వండర్ ఫుల్ ఎక్స్ పీరియన్స్ అన్నారు. యాక్టర్ అభినవ్ గోమఠం మాట్లాడుతూ.. డార్లింగ్ టీజర్ ట్రైలర్ ప్రామెసింగ్ గా వున్నాయి. వివేక్ సాగర్ సూపర్ మ్యూజిక్ ఇచ్చారు. అశ్విన్ ఆల్ ది బెస్ట్. తను చాలా కమర్షియల్ గా సినిమా చేశాడు. దర్శి హార్డ్ వర్క్ రిజల్ట్ దొరుకుతుంది. నభా క్యారెక్టర్ చాలా బావుంది. చాలా మంచి టీం. హనుమాన్ సక్సెస్‌ని డార్లింగ్ కంటిన్యూ చేస్తుంది' అన్నారు.

